తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
04 జూలై 2026
పేజీలు : 8
Follow :

# గరిడేపల్లికి రూ.12.74 కోట్ల రోడ్ల వరం

○ ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులే లక్ష్యమని వెల్లడి

○ ఐదు బీటీ రోడ్లను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**గరిడేపల్లి, జూలై 03(జనంసాక్షి):** గరిడేపల్లి మండలంలో గ్రామీణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా రూ.12.74 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐదు బీటీ రోడ్లను రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కే.నరసింహతో కలిసి వివిధ గ్రామాల్లో ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. కల్మలచెర్వు, పాలకవీడు సబ్‌స్టేషన్ వరకు రూ.4.20 కోట్లు, కల్మలచెర్వు,గానుగబండ వరకు రూ.2.80 కోట్లు,సొమ్లా తండ, హనుమంతులగూడెం పీడబ్ల్యూడీ రోడ్డు వరకు రూ.84 లక్షలు గానుగబండ హనుమంతుల గూడెం వరకు రూ.3.50 కోట్లు,గానుగబండ హైస్కూల్ పర్రెడ్డిగూడెం వరకు రూ.1.40 కోట్లు నిర్మించిన బీటీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలకు నాణ్యమైన తారు రోడ్లు అందించేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లపై ట్రాక్టర్లకు బిగించే ఫుల్ వీల్స్,ఆఫ్ వీల్స్ తిప్పకుండా ప్రజలు సహకరించాలని రోడ్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ ఏడాది ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, గరిడేపల్లి ఇంచార్జ్ తహసీల్దార్ ఎన్.స్రవంతి,సర్పంచు లు గూగులోత్ లక్పతి నాయక్, కడియాల పద్మ,కందుల మంగమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### గ్రామీణ మహిళలను సాంకేతికంగా తీర్చిదిద్ది, వ్యవసాయ రంగంలో

# నూతన ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి, కరెస్పాండెంట్ జులై 3 (జనం సాక్షి)** గ్రామీణ మహిళలను సాంకేతికంగా తీర్చిదిద్ది, వ్యవసాయ రంగంలో నూతన ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఏ, సర్ఫ్ ఆధ్వర్యంలో, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల సహకారంతో, హెట్రో గ్రూప్ సంస్థల సి ఎస్ ఆర్ నిధుల సహకారముతో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు నిర్వహిస్తున్న 10 రోజుల కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. శిక్షణ కార్యక్రమం రెండవ రోజు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని శిక్షణను పరిశీలించారు.

ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియోగం వల్ల వ్యవసాయ వ్యయాలు తగ్గడంతో పాటు పనుల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లాలోని 17 మండలాల నుండి ఎంపికైన 51 మంది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని మిరాయి మరియు ఫ్లయింగ్ వెడ్జి బెంగళూరు సంస్థలకు చెందిన నిపుణుల బృందం డ్రోన్ ఆపరేషన్, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ, వ్యవసాయంలో డ్రోన్ వినియోగం తదితర అంశాలపై సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందిస్తోందని అన్నారు.

గ్రామీణ మహిళలను ముందుంచేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెట్రో గ్రూప్ సంస్థల యన్ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవీందర్ పాల్గొని శిక్షణ పొందుతున్న సభ్యులను అభినందించారు.

## విద్య, వైద్యం,ఉపాధి అందరికి అందాలన్నదే ధ్యేయం

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్



**చౌటుప్పల్ జూలై 3(జనంసాక్షి)** కనీస అవసరాలైన విద్య,వైద్యం, ఉపాధి అందరికి అందాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ ధ్యేయమని అన్నారు.మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామంలో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ నందగిరి వెంకటేష్ ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. రెడ్డిబావి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రత నిమిత్తం సొంత ఖర్చులతో త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహిస్తామన్నారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే కంగారుపడి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసి అప్పులపాలు కావొద్ద న్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఫౌండేషన్ ను సంప్రదిస్తే, ఆసుపత్రుల్లో తమ వంతు మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల సమస్యలు ఉన్నా స్థానిక యువత, పెద్దలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు ఫౌండేషన్ తరపున కృషి చేస్తామని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం

వలిగొండ, జూలై 3( జనం సాక్షి ) మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ రాపోలు గోపి, ఉప సర్పంచ్ రావుల దనమ్మ పద్మా రెడ్డి డాక్టర్లు శుక్రవారం ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి ఉచిత వైద్య శిబిరం ఎంతో ఆసరాగా నిలిచిందని అన్నారు. సాధారణ వ్యాధులకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, దంతూరి యాదయ్య, నారి సత్తయ్య, శ్యామల శ్రీనివాస్, కోతి శంకరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





### ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదినం సందర్భంగా

# కాలనీవాసులకు బోరు సౌకర్యం

**చింతపల్లి, జులై 03(జనంసాక్షి)** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలోని కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి సమీప కాలనీవాసుల కోసం మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాయితి జితేందర్ రెడ్డి తన సొంత నిధులతో బోరు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో స్థానికులు జితేందర్ రెడ్డిని ఆశ్రయించగా ఆయన వెంటనే స్పందించి బోరు తవ్వించి, మోటారు బిగించి ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ జితేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, కలగొని రాజశేఖర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు, మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్, దాసరి మారయ్య, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ, సందే బిక్షం, నెలపట్ల మురళి, గంటేల నరేష్, ఉడుత లింగయ్య, రామవత్ శ్రీను నాయక్, రామవత్ భగ్గు నాయక్, కలగొని మల్లయ్య, తిరుమని విష్ణు, పూల వెంకటయ్య, సందే వెంకటయ్య, నర్సింహ, రామలింగం, శ్రీను, రాములు, రాశిక శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ఎన్యూమరేషన్ ఫారం సమర్పిస్తేనే

# ఓటరు జాబితాలో పేరు

### ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ శ్రీదేవి

మిర్యాలగూడ, జూలై 3 (జనం సాక్షి)

మిర్యాలగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం నెం. 267 వద్ద కొనసాగుతున్న ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని ఆర్డీఓ శ్రీదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణతో పాటు బీఎల్ఓ యాప్‌లో ఆన్‌లైన్ నమోదు విధానాన్ని ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీదేవి మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరికి బీఎల్ఓలు ఇంటింటికీ అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా పూర్తిగా నింపి తిరిగి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని సూచించారు. ఫారం సమర్పించిన వారి వివరాలనే ఓటరు జాబితాలో నమోదు చేస్తారని, ఫారం సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు కొనసాగకపోయే అవకాశం ఉంటుందని తెలిపారు."మాకు ఇప్పటికే ఓటరు గుర్తింపు కార్డు ఉంది... గత ఎన్నికల్లో ఓటు వేశాం... మళ్లీ ఫారం నింపాల్సిన అవసరం లేదు" అనే అపోహతో ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందుతుందని, దానిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్ ఆర్ఐ, బీఎల్ఓ పద్మ, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

చింతపల్లి, జూలై 03(జనంసాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎమ్మార్వో, విజయలక్ష్మి, జెపివో, బివెల్ వో , బివెల్ఏ,ల సమన్వయంతో నిర్వహిస్తున్నారు. బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, ధ్రువీకరణ చేపడుతున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అనర్హుల తొలగింపును నివారించేందుకు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నా మని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ ,గోవింద్ అంజలి, ఎర్ర కిరణ్ ఎండి ఖలేద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీల నియామకం

సూర్యాపేట(జనంసాక్షి):

సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల, సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులుగా కోతి గోపాల్ రెడ్డి, సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా వెలుగు వెంకన్న, చివ్వెంల మండల అధ్యక్షులుగా ధరావత్ వీరన్న నాయక్, ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షులుగా ముసుకు రామచంద్రారెడ్డి, పెన్ పహాడ్ మండల అధ్యక్షులుగా తూముల సురేష్ రావు నియమితులయ్యారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



## గూడూరులో మద్యపాన నిషేధంపై తీర్మానం

బీబీనగర్ (జనంసాక్షి):

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు మద్యపానాన్ని నిషేధిస్తూ తీర్మానం చేశారు. గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతున్నందున ప్రజలు మద్యానికి బానిసలు అవుతున్నారని దీంతో గ్రామంలోని మద్యపాన నిషేధాన్ని అమలు చేయనున్నట్లు సర్పంచ్ అలివేల శ్రీనివాస్ అన్నారు. బెల్ట్ షాపులను 15 రోజులలో మూసివేయాలని గడువు ఇస్తూ, ఈనెల 18వ తేదీ నుంచి గ్రామంలోని పూర్తిస్థాయిలో బెల్ట్ షాపులు మూసివేసి మద్యం విక్రయాలను నిలిపివేయాలని గ్రామసభలో తీర్మానం చేశారు. గ్రామపంచాయతీ చేసిన తీర్మానాన్ని కాదని గ్రామంలోని ఎవరైనా బెల్ట్ షాపులు కొనసాగిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందజేసి స్వయంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పట్టించనున్నట్లు గ్రామ సభలో పేర్కొన్నారు.

## యూరియా యాప్ రద్దు చేసి పాత విధానంలోనే సరఫరా చేయాలి: దడిపల్లి ప్రభాకర్

మోత్కూర్ జూలై 3 (జనం సాక్షి)



రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేసి, గతంలో అమలు చేసిన పాత విధానంలోనే యూరియా సరఫరా చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం యూరియా సరఫరా కోసం ప్రవేశపెట్టిన కొత్త యాప్ కారణంగా సాగుభూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు లేని అనేక మంది రైతులు యూరియా పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ప్రస్తుతం రైతులు నార్లు పోసి, నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న సమయంలో కూడా గ్రామీణ ప్రాంతాల్లో చాలామందికి స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, సిగ్నల్ సమస్యలు ఉండటం వల్ల యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయడం కష్టంగా మారిందన్నారు. యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఆన్‌లైన్‌తో సంబంధం లేకుండా పాత విధానంలోనే యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో వ్యవసాయ పెట్టుబడి భారం మరింత పెరిగిందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించి వ్యవసాయానికి చేయూతనివ్వాలని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దడిపల్లి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, మీ-సేవ కేంద్రాల సేవలపై కలెక్టర్ సమీక్ష:

నల్గొండ, జూలై 3,(జనం సాక్షి):

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలని, అలాగే మీ-సేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన యూజర్ చార్జీలకే సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు, మీ-సేవ కేంద్రాల నిర్వాహకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచడం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందించడం, ఎఫ్ఆర్ఎస్ నమోదు, ఆరోగ్య పరీక్షలు, మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం, మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఒలింపియాడ్లు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు.అనంతరం మీ-సేవ కేంద్రాల నిర్వహణపై



సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకే సేవలు అందించాలని, ప్రజల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయవద్దని హెచ్చరించారు. దరఖాస్తుల వివరాలను తప్పులులేకుండా నమోదు చేయాలని, ముఖ్యంగా విద్యార్థుల నుంచి సర్టిఫికెట్లు, ఇతర సేవల కోసం అదనపు రుసుములు తీసుకోరాదని స్పష్టం చేశారు. మిర్యాలగూడ రోడ్డులోని టూ బీహెచ్‌కే కాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో కొత్త మీ-సేవ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉందని, స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా కట్ట మల్లారెడ్డి నియామకం

నూతనకల్ జూలై 3(జనంసాక్షి)

నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కట్ట మల్లారెడ్డి ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం జరిగింది శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కట్ట మల్లారెడ్డి కి ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా వారి నివాసంలో అధ్యక్ష నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అందరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తానని కార్యకర్తలకు అండగా ఉంటానని రాబోయే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని నా ఎంపికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చెన్నారెడ్డి వివేక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ నాయకురాలు మహేశ్వరం చంద్రకళ మండల కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి చంద్రారెడ్డి నకిరేకంటి వెంకన్న పాల్వాయి నాగరాజు అశోక్ యాదవ్ మద్దెల సురేందర్ జహంగీ గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





“ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం, నిరుపేదల కన్నీరు తుడవడం, సామాజిక బాధ్యతను జీవిత లక్ష్యంగా మలచుకోవడం కొద్దిమందికే సాధ్యం. అలాంటి అరుదైన సేవా ప్రస్థానాన్ని మూడు దశాబ్దాలుగా కొనసాగిస్తూ రక్తదానం, అన్నదానం, వైద్య శిబిరాలు, గీత కార్మికుల సంక్షేమం, పేద విద్యార్థులకు చేయూత వంటి అనేక కార్యక్రమాలతో వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తిగా కెఎల్ఎన్ ప్రసాద్ ప్రత్యేక గుర్తింపు పొందారు.



కోదాడ, జూలై 03 (జనంసాక్షి) :

# సేవే జీవనవ్రతం

## మూడు దశాబ్దాలుగా మానవత్వానికి చిరునామా కెఎల్ఎన్ ప్రసాద్

- ఆపదలో అండగా.. వేలాది మందికి భరోసా
- రక్తదానం నుంచి అన్నదానం వరకు నిరంతర సేవా యజ్ఞం
- గీత కార్మికుల సంక్షేమం, విద్యార్థుల ప్రోత్సాహానికి విశేష కృషి
- సామాజిక సేవలో మూడు దశాబ్దాల ప్రస్థానానికి విశేష గుర్తింపు

### చిన్ననాటి విలువలే... సేవా ప్రస్థానానికి పునాది

పేదలు, మధ్యతరగతి ప్రజలకు సామాజిక న్యాయం అందించడంలో కెఎల్ఎన్ ప్రసాద్ చేసిన కృషి రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష గుర్తింపు తెచ్చిపెట్టింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన తండ్రి కారింగుల బలరామమూర్తి నుంచి క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకున్న ప్రసాద్, ఉన్నత విద్య అనంతరం న్యాయశాస్త్రంలో ప్రవేశించి న్యాయవాదిగా ప్రజలకు న్యాయపరమైన సేవలు అందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలకు గుర్తింపుగా 1998లో అప్పటి జిల్లా కలెక్టర్ నీలం సహాని చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు. 2002లో మెదడువాపు వ్యాధి నివారణపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో విశేష కృషి చేశారు. కెఎల్ఎన్ యువసేన ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. 2014లో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని అప్పటి జిల్లా ఎస్పీ ప్రకాశ్ యాదవ్ ప్రారంభించడం విశేషం. ఈ శిబిరాల ద్వారా వందలాది మంది ప్రజలు వైద్య సేవలు పొందారు. సమాజంలో రక్తదానం పట్ల చైతన్యం కల్పించేందుకు భారీ స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. 2014లో అప్పటి ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి ప్రారంభించిన రక్తదాన శిబిరం యువతలో సేవాభావాన్ని పెంపొందించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అన్నదానం నుంచి గీత కార్మికుల సంక్షేమం వరకు..

“అన్నదానం మహాదానం” అనే భావనతో కెఎల్ఎన్ ప్రసాద్ అనేక సందర్భాల్లో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కోదాడ 12వ బ్లాక్‌లో నిర్వహించిన అన్నదానం విశేష ఆదరణ పొందగా, అనాథాశ్రమాలు, వృద్ధులు, నిరుపేదలకు నిరంతరం ఆహార సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా మహమ్మారి సమయంలో లాక్‌డౌన్ కారణంగా ఇబ్బందులు పడిన కుటుంబాలకు సుమారు 15 రోజుల పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆదుకున్నారు. రామసముద్రం ప్రాంతంలో పోలీసు శాఖ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు సహకరిస్తూ ఆహార పంపిణీ చేపట్టడం ద్వారా సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. గీత కార్మికుల సంక్షేమంలో కెఎల్ఎన్ ప్రసాద్ పాత్ర విశేషమైనది. సంఘ నాయకునిగా కార్మికులకు లైసెన్సులు ఇప్పించడం, ప్రమాద బీమా, పెన్షన్లు, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆర్థిక సహాయం, మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కృషి చేశారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలోనూ ముందుండగా, 1996లో కోదాడలో గీత కార్మికుల ఐక్యత కోసం కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.





### మానవతనే మార్గదర్శకంగా భావిస్తూ..

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ, యువతకు క్రీడా సామగ్రి, టీ-షర్టు అందజేయడం, విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం ద్వారా క్రీడలను ప్రోత్సహించారు. పేద మహిళలకు చీరల పంపిణీ, సామాజిక సహాయ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవల్లో భాగంగా పలు గ్రామాల్లో కంఠమహేశ్వర స్వామి దేవాలయాల నిర్మాణానికి సహకరించారు. సామాజిక సేవలో చేసిన విశేష కృషికి అనేక స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంఘాలు ఆయనను సన్మానించాయి. అయితే గుర్తింపులు, అవార్డుల కంటే సమాజానికి సేవ చేయడమే తనకు ముఖ్యమని కెఎల్ఎన్ ప్రసాద్ చెబుతుంటారు. ప్రజా సేవనే పరమావధిగా, మానవతనే మార్గదర్శకంగా భావిస్తూ మూడు దశాబ్దాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న కెఎల్ఎన్ ప్రసాద్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# పాములపాడులో ఘనంగా ఓటరు చైతన్య కళా ప్రదర్శన

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## తెలంగాణ సాంస్కృతిక సారధి బృంద నాయకులు ఇరిగి శ్రీనివాస్




**మాడుగులపల్లి, జూలై 03(జనం సాక్షి):** 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందుటకు అర్హులని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వెంటనే తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి నల్లగొండ బృంద నాయకులు ఇరిగి శ్రీనివాస్ పిలుపునిచ్చారు మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపాడు గ్రామంలో శుక్రవారం ఓటు విలువ, ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం ఆట, పాట, మాటల ద్వారా ప్రదర్శించిన కళారూపాలు గ్రామీణులను ఆలోచింపజేసి చైతన్య పరిచాయి ముఖ్యంగా దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉన్న యువత ఓటు నమోదులో క్రియాశీలకంగా, చైతన్యవంతమైన పాత్ర పోషించాలని ఇరిగి శ్రీనివాస్ కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కేవలం బోగస్ ఓట్ల తొలగింపు కోసమేనని, అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటుకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు స్థానిక బూత్ లెవెల్ అధికారుల (బీఎల్ఓ) సహకారంతో నిర్దేశిత ఫారంలో సరైన సమాచారాన్ని పొందుపరిచి సమర్పిస్తే సులభంగా ఓటు నమోదు అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజయ్య, తెలంగాణ ఉద్యమకారుడు మామిడి సైదులు, బీఎల్ఓలు, స్థానిక యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చేకూరిని మర్యాదపూర్వకంగా కలసిన.. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.బి కోటిరెడ్డి ..

**హాలియా. జూలై 3 జనం సాక్షి**

నిడమనూరు మండలం,శాఖాపురం నందు...మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు,పెద్దలు..చేకూరి హనుమంత రావు ని ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన.. బినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి . బిహనుమంతరావు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ తో పాటు...మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ.రమేష్,న్యాయవాది ఉన్నం చిన్న వీరయ్య,నాయకులు.. బొల్లం సైదులు యాదవ్ ఉన్నారు.

## 100% సబ్సిడీతో ఉచిత పత్తి విత్తనాలు



**చింతపల్లి, జులై 03(జనంసాక్షి)**

పత్తి ఉత్పాదకత మిషన్ (కాటన్ కపాస్ క్రాంతి) పథకం కింద చింతపల్లి మండల రైతులకు 100 శాతం సబ్సిడీతో నాణ్యమైన పత్తి విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయనుంది. శనివారం మండలంలోని అన్ని రైతు వేదికలలో విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి ,మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గురువారం చింతపల్లి రైతు వేదికలో గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ ప్రారంభించారు. పథకం కింద ఒక్కో రైతుకు ఒక ఎకరానికి సరిపడా పత్తి విత్తనాలను అందజేయనున్నారు.ఈ విత్తనాలతో సాగు చేసిన పంటలను జియో ట్యాగింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షిస్తారు. రైతుల సాగు వ్యయం తగ్గించి అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.రైతులు ఈ విత్తనాలను ఇప్పటికే సాగులో ఉన్న పత్తి సాళ్ల మధ్యలో వేయకుండా, ప్రత్యేకంగా ఒక ఎకరం విస్తీర్ణంలో హెచ్‌డీపీఎస్ (హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్) విధానంలోనే సాగు చేయాలని సూచించారు. ఈ పంటకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు కూడా విడిగా వినియోగించాలని తెలిపారు.అర్హులైన రైతులు శనివారం తమ సమీప రైతు వేదికలో విత్తనాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు..

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్



**మోత్కూరు జూలై 3 (జనం సాక్షి)** మోత్కూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నాలుగో వార్షిక బ్రహ్మోత్సవాల్లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు డా. గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు మేఘారెడ్డి, యాకుబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పి. రమేష్, పట్టణ అధ్యక్షులు జంగా శ్రీను, కౌన్సిలర్లు శోభ సోమల్లు, నల్ల మధు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోత్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా రాచకొండ బాలరాజు గౌడ్



**మోత్కూర్ జూలై 3 (జనం సాక్షి)**

మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గా రాచకొండ బాలరాజు గౌడ్ నియమితులయ్యారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి అధిష్ఠానం ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## స్టేట్ సెకండ్ మార్క్ సాధించిన జయ స్కూల్ స్టూడెంట్ దేవిప్రియ




**సూర్యాపేట (జనంసాక్షి):** ఎస్ఎస్సీ 2026 పరీక్ష ఫలితాలలో తమ స్కూల్ స్టూడెంట్ దేవిప్రియ రీవాల్యుయేషన్ నందు స్టేట్ సెకండ్ మార్క్ 596 మార్కులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ స్కూల్ కరస్పాండెంట్ జయవేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దేవిప్రియ గతంలో 594 మార్కులు పొందగా, రీవాల్యుయేషన్ నందు 2 మార్కులు కలవగా మొత్తం 596 మార్కులు సాధించడం జరిగిందన్నారు.దేవిప్రియతో పాటు తమ పాఠశాల మరో స్టూడెంట్ డి.రిత్విక 596 మార్కులు సాధించినట్లు తెలిపారు.జయ స్కూల్ నుండి ఇద్దరు స్టూడెంట్స్ పదవ తరగతిలో స్టేట్ సెకండ్ మార్క్ 596 సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జయ స్కూల్ నందు జరిగే పటిష్ఠమైన ప్రణాళిక, ప్రోగ్రామ్ ద్వారా ఈ అద్భుత ఫలితాలు సాధించడం జరుగుతుందని తెలిపారు.స్టేట్ సెకండ్ మార్క్ సాధించిన స్టూడెంట్స్ ను స్కూల్ డైరెక్టర్లు బింగి పద్మ, జెల్లా పద్మ,ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరం: బొమ్ము శ్రీనివాసు



**గుర్రంపోడు, జూలై 03, (జనంసాక్షి)**

నిరుపేదలకు, ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని కాంగ్రెస్ పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు బొమ్ము శ్రీనివాస్ అన్నారు.మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన వంగూరు రేణుకకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి లబ్ధిదారురాలికి అందజేశారు. బాధితురాలి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి రూ. 40,000 ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ సందర్భంగా బొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు వైద్యం కోసం అప్పులపాలై ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొప్పోలు సర్పంచ్ మారెపాక శంకర్, కోయిగూరోని బావి ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడి జయమ్మ పరశురాం, మాజీ ఉపసర్పంచ్ మామిడి అశోక్, వార్డు మెంబరు శైలజ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలే చిరంజీవి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో జర్నలిస్టులకు ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్. షానూర్

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 3 (జనంసాక్షి)**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు అనేక ఒత్తిడులు, ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని,ఎండనక, వాననక, పగలు?రాత్రి తేడా లేకుండా ప్రజా సేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని, జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన సమయంలో సరైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు, క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వైద్య సదుపాయాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, మండల అధ్యక్షులు సిద్దులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా జనంసాక్షి జూలై 3**



నిడమనూరు మండల పరిధిలోని శ్రీ సాయి పంక్షన్ హాల్ శాఖాపురం నందు నిడమనూరు మండల కేంద్ర వాస్తవ్యులుకాళే మస్తాన్ రావు గారి కుమార్తె, ఝాన్సీ - సతీష్ గార్ల వివాహ మహోత్సవలలో పాల్గొని ఆశీర్వదించిన బినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి .బిఎమ్మెల్సీతో పాటుమాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.వి రమణరాజు,మాజీ యం.పి.టి.సి రమేష్,నల్లమోతు వెంకటేశ్వర్లు, బొల్లం సైదులు,ఉన్నం చిన్న వీరయ్య, ముజ్జా శ్రీహరి,ఉప సర్పంచ్ సౌడబోయిన పుష్పలత శ్రీనివాస్,మేకల గురవయ్య, మేకల సైదయ్య,దండెం రామలింగం,దండెం నాగరాజు,ముక్క మల్లయ్య, మట్టపల్లి మల్లయ్య, కూన్ రెడ్డి లింగారెడ్డి,సుధాకర్ రెడ్డి,చిన బుజ్జయ్య,మండలి శ్రీనివాస్ యాదవ్,డ్రైవర్ సత్యం రెడ్డి, కట్టా ప్రభాకర్ రెడ్డి,శ్రావణ్ యాదవ్,కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి,కోటిరెడ్డి,సత్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన

**చౌటుప్పల్ జూలై 3(జనంసాక్షి)**

మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తెలుసుకున్న ఇ.ఎల్.వి. భాస్కర్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అయ్యప్ప స్వామి సన్నిధానం సమీపంలోని బోరు నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న నీటి ట్యాంక్‌కు పైప్‌లైన్ కనెక్షన్ లేకపోవడం వల్ల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఇ.ఎల్.వి. భాస్కర్, పైప్‌లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక, శ్రీశైలం, ఉప సర్పంచ్ ముద్దం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## సంఘ నాయకులందరూ ఐక్యంగా ముందుకు సాగాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదవులు పొందిన సూర్యాపేట పట్టణానికి చెందిన నాయకులను, ఆర్యవైశ్య డాక్టర్లను ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు శ్రీనివాసరావు మరియు కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సూర్యాపేట పట్టణంలోని గీతా మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదవులు పొందిన నాయకులు బండారు రాజా, బొమ్మిడి లక్ష్మీనారాయణ, చల్లా లక్ష్మీకాంత్, మంచాల రంగయ్య, తాటికొండ సీతయ్య, మహిళా నాయకురాలు కలకోట అనిత, తోట కమల, పోతుగంటి సునీత, దేవరశెట్టి ఉమారాణి, డాక్టర్లు దేవరశెట్టి దినేష్, బండారు సుమను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ నాయకులు కుక్కడపు శ్రీనివాసరావు, కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదవులు పొందిన నాయకులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానించినట్లు చెప్పారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్య నాయకులందరూ కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా శ్రీధర్, వంగవేటి రమేష్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త,గుండా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట-అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును పునరుద్ధరించకపోతే ఆర్‌ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




రామన్నపేట, జూలై 3 (జనంసాక్షి):
రామన్నపేట?అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును తక్షణమే పునరుద్ధరించి విద్యార్థుల రవాణా సమస్యను పరిష్కరించాలని లేనిపక్షం లో నల్లగొండ ఆర్ఎం కార్యాలయాన్ని విద్యార్థులతో ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రామన్నపేట- అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ రూట్ పరిధిలోని 9 గ్రామాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నప్పటికీ, మండల కేంద్రానికి కనీస రవాణా సౌకర్యం లేక విద్యాభ్యాసానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. ప్రతిరోజూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో ఒక్కో విద్యార్థి రోజుకు సుమారు రూ.100 వరకు ఖర్చు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారంగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థు లతో కలిసి ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడ ిస్తామని, బస్సు వచ్చేదాకా విద్యార్థుల పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మండల నాయకులు తుర్కపల్లి లోకేష్ యాదవ్ ముకిడి ప్రవీణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మమత రెస్టారెంట్ పక్కన ఇమ్మడి సందీప్, రంగు సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ మెమెంటోస్ గిఫ్ట్ ఆర్టికల్స్ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు ఇమ్మడి సందీప్, రంగు సాయి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో నిరంతర అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలతో పాటు గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వడ్త్య రమేష్

**చందంపేట జూలై 3 (జనంసాక్షి)**



చందంపేట మండలం ఉస్మాన్‌కుంట గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు వడ్త్య రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లోటవత్ బీమా నాయక్, కేతవత్ రమేష్, ఆలయ పూజారి లోటవత్ దాస్రు, ఉపసర్పంచ్ హాతిరం, చందా నాయక్, బుజ్జిబాబు, నేనావత్ నరసింహ నాయక్, ఎన్.ఎన్. చారి, ఉపసర్పంచ్ విజయ్ నాయక్, నోముల మహేశ్, జీవన్, శివతో పాటు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వారి సహకారంతో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా దేవరకొండ నియోజకవర్గ నాయకులు, గుర్రపు తండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి నేనావత్ జ్యోతి ప్రసన్న బాలు నాయక్, యువజన నాయకులు నేనావత్ దేవరన్ నాయక్ హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని ఒక వ్యక్తి చేసిన రక్తదానం అనేక మంది ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్.ఎస్.యు.ఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ సేవ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని అయన తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశయాలకు అనుగుణంగా యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆంజనేయులు, డాక్టర్ ఉషారాణి, బహుజన మేధావి టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎస్సీ డిపార్ట్మెంట్ డాక్టర్ యేకుల రాజారావు, ఎన్ఎస్ యుఐ నాయకులు రఫీక్, పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, రామావత్ జగన్ నాయక్, రామకృష్ణ, కృష్ణ యాదవ్, రాము లు, యేకుల అనిత సురేష్, పంబాల పర్వతాలు, కుమార్, తుకారం, రమేష్ బాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇల్లు లు మంజూరు చేస్తాం

## హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి : గుడిసెలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా నాగార్జునసాగర్



**హాలియా జూలై 3 జనంసాక్షి** శాసనసభ్యులు శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ళు" పథకాన్ని ప్రాధాన్యంగా అమలు చేసి హాలియా మున్సిపాలిటీకి గుడిసెలు లేని మున్సిపాలిటీగా రూపాంతర చేయాలని సూచించింది.

శాసనసభ్యుల దృష్ట్యా, స్థలంలో ఖాళీగా ఉండి గుడిసెలలో నివసిస్తున్న అర్హులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ, అవార్డులైన లబ్ధిదారులకు శాశ్వత గృహాలు కేటాయించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. శాశ్వత నివాసాల ద్వారా గ్రామీణ జనసముగ్రమంలో జీవనమూల్యాల మెరుగుదల కలిగించేందుకు ఈ పథకం కీలకంగా ఉంటంది.

ఈ పనులను సమన్వయం చేసేందుకు, ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పిడి శ్రీ రాజకుమార్ గారు మరియు హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గార్లు హాలియా మున్సిపాలిటీలో గుడిసెలో నివసిస్తున్న కుటుంబాలను పరిశీలించి వారి పరిస్థితులను సర్వే చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో హాలియా మునిసిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ దీపావత్ ప్రసాద్, 12వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎడవల్లి రంజిత్, హౌసింగ్ ఎఈ, వార్డు అధికారులు, మరియు గుడిసెలలో నివసిస్తున్న ప్రజలు పాల్గొన్నారు.ప్రజావాస సంక్షేమానికి సంబంధించి ఈ సర్వే మరియు భవిష్యత్ బృందాల సమీక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథక పరిధిలో శాశ్వత ఇళ్ల కేటాయింపు జరగనుందని అధికారులు తెలిపారు.



# పారిశుధ్య కార్మికులు డంపింగ్ యార్డ్ ను పరి శుభ్రంగా ఉంచాలి

### అంగడిపేట గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి

**పి.ఏ.పల్లి,జూలై 03 (జనంసాక్షి)** అంగడిపేట గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను స్థానిక సర్పంచ్ రమావత్ చిరంజీవి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ధన్ సింగ్ తో కలిసి పరిశీలించి,శుభ్రం చేపించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు డంపింగ్ యార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన వారిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కూడలిలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొర్ర ధన్ సింగ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రావుల శ్రీనివాస్ యాదవ్



**హాలియా జూలై 3 జనంసాక్షి** అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చలమారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్ యాదవ్ను. ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. ఎంపీ రఘువీర్ రెడ్డి. మాజీ సేల్పీ నేత జానారెడ్డికి. నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పున్నా కైలాస నేత ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గానికి ఉన్నతమైన పదవి లభించడంతో పలువురు బీసీ నేతలు హర్ష వ్యక్తం చేశారు.



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని, శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ప్రజలందరి ఆశీస్సులు ఆయనపై ఉండాలని కొండమల్లేపల్లి తహసీల్దార్ నరేందర్ ఆకాంక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పేదలు, రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆయనకు మొక్కను బహూకరించారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరక్ష తల్లి పిల్లల ఆసుపత్రిని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. వైద్య సేవల్లో మానవత్వం, బాధ్యతతో వ్యవహరించాలని ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందేలా కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి చెందుతూ ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, సీనియర్ నాయకులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షుడు, చెన్నారం సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, తిరుపతయ్య, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు



**కొండమల్లేపల్లి, జులై 3 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో తమ అభిమాన జననేత ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా బాణాసంచాలు కాల్చారు. ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సాహంగా కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పండ్లు పంచారు. ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రజా క్షేత్రంలో వారి విలువైన సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు భగవంతుడు ఎన్నో శక్తిసామర్థ్యాలు ప్రసాదించి ప్రజలకు మరింత సంక్షేమ ఫలాలు అందించాలని కోరుకుంటూ గిరిజన కోటాలో మా ఎమ్మెల్యే బాలన్నకు మంత్రి పదవి అవకాశం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేగటి రవి

తుంగతుర్తి జూలై 3 (జనంసాక్షి)



తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడి గా రేగటి రవి ఎన్నికయ్యారు,ఈ మేరకు డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య నుండి నియామక పత్రం అందుకున్నారు, ఈయన గతంలో మండల పరిధిలోని బండ రామారం ఎంపీటీసీగా పనిచేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు కృషిచేసిన ఎమ్మెల్యే మందుల సామేలుకు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు, మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అభివృద్ధి పథంలో నడిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.



### పేదలసొంతింటి కల సాకారం చేయడమే

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా జనం సాక్షి జులై 3

పేదల సొంతింటి కల సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలియా మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి అన్నారు శుక్రవారం నాడు హాలియా మున్సిపాలిటీ పరిధి, 11వ వార్డులో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన నివాసాన్ని కల్పించడం ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఇందిరమ్మ గృహాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పౌష్టికమైన జీవనమానం ఏర్పరిచేందుకు ప్రభుత్వ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.లబ్ధిదారుల స్థలాల పర్యవేక్షణలో నల్గొండ జిల్లా ఖ.ఆ. రాజ్‌కుమార్ గారు ముఖ్యపాత్ర వహించారు. కార్యక్రమానికి హాలియా 11వ వార్డ్ కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్, 12వ వార్డ్ సలహాదారు ఎడవల్లి రంజిత్, హౌసింగ్ ?ఈ, వార్డ్ అధికారులూ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు మున్సిపాలిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లె దవఖానలో సిబ్బంది కొరత.. వైద్యసేవలు అస్తవ్యస్తం

భద్రాచలం జూలై 03 (జనంసాక్షి)



భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవఖాన)లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందడం లేదని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డి. సీతాలక్ష్మి ఆరోపించారు. శుక్రవారం ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పల్లె దవఖానల సమస్యలపై నిర్వహించిన సర్వే సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సుమారు 8 వేల మంది ప్రజలకు సేవలు అందించాల్సిన అశోక్‌నగర్ పల్లె దవఖానలో గత రెండేళ్లుగా ఎంఎల్‌హెచ్‌పీ, ఫస్ట్ ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రథమ చికిత్స అందించే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం నుంచి మందులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు అందించేందుకు తగిన సిబ్బంది లేకపోవడం వల్ల దవఖాన సేవలు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేవలం సెకండ్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతోనే దవఖాన నిర్వహించబడు తుండటంతో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్య పరిరక్షణ కోసం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్య రంగాలపై ఐద్వా, డివైఎఫ్ఐ సంయుక్తంగా సర్వేలు నిర్వహిస్తున్నాయని, గుర్తించిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు నాదెండ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఉస్తేల జ్యోతి, డివైఎఫ్ఐ నాయకులు దారిశెట్టి సతీష్‌బాబు, సంద్ర భూపేంద్ర, సీఐటీయూ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ జన్మదిన వేడుకలు

### అంగడిపేట స్టేజీ యందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పి.ఏ.పల్లి,జూలై 03(జనంసాక్షి)



దేవరకొండ అభివృద్ధి ప్రదాత,జనం మెచ్చిన నాయకుడు,ప్రజల సమస్యను తీర్చే ప్రజా నాయకుడు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదినం సందర్భంగా పి.ఏ.పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెర్మటి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అంగడిపేట స్టేజీ వద్ద కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాలు నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నెర్మటి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బాలు నాయక్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించాడు.అదే విధంగా మంత్రి పదవి చేపట్టి దేవరకొండ నియోజకవర్గం రూపురేఖలు మార్చాలని ఆశాభావం వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తేరా సత్యనారాయణ రెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,సర్పంచులు రమావత్ చిరంజీవి,తూటిపల్లి సత్తెమ్మ నాగేష్,గొంగడాల వెంకటయ్య,రాగం అంజయ్య, కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్,కర్ణయ్య,రమేష్ నాయక్,భీముడు,గోవర్ధన్ నాయక్,లక్ష్మణ్ రాజు,ఆంజనేయులు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణపై ఎదులాపురం మున్సిపాలిటీ ఫోకస్..

### 10 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభం..

ఖమ్మం రూరల్,జూలై 3 :(జనం సాక్షి)




ఎదులాపురం మున్సిపాలిటీ సుందరీకరణ, పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 26, 27వ వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పి. అనితతో కలిసి కమిషనర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు 32 వార్డుల్లో తొలి విడతగా 10 వార్డులను ఎంపిక చేసి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎంపిక చేసిన వార్డుల్లో సైడ్ కాలువల పూడికతీత, జంగిల్ కటింగ్, పరిసరాల పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న పాత భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డులో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఈఎంసీ వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్, వార్డు కౌన్సిలర్లు కడవ నవీన్, బి. దివ్య,బి.మహేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. వీరన్న, కిరణ్,హుసేన్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా పత్తి విత్తనాల పంపిణీ

తుంగతుర్తి జులై 3 (జనంసాక్షి)



పత్తి సాగు చేసే రైతులకు జాతీయ పత్తి ఉత్పాదక పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు, శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పత్తి ఉత్పాదకతను పెంచేందుకు నియోజకవర్గంలోని తుంగతుర్తి, అర్వపల్లి, మద్దిరాల, నాగారం, నూతనకల్, తిరుమలగిరి మండలాల రైతులకు 1000 హెక్టార్ల గాను 12150 పత్తి ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు, ఎం సి పి పథకం కింద ప్రతి రైతుకు గరిష్ఠంగా రెండున్నర ఎకరాలకు అవసరమైన విత్తనాలు తో పాటు పురుగు మందులు, ప్లాంట్ గ్రోత్ నియంత్రికాలు, వేప నూనె వంటి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు, దీనివల్ల ప్రతి రైతు ఒక హెక్టారు 14 వేల నుండి 18 వేల వరకు లబ్ధి చేకూరుతుందని అన్నారు, పత్తి వేసే రైతులు విత్తనాలు కావలసినవారు సంబంధిత మండలాల వ్యవసాయ శాఖ అధికారి సంప్రదించి పొందవచ్చునని తెలిపారు

# సారపాకలో పబ్లిక్ టాయిలెట్ల దుస్థితి..

## ప్రజలకు తీవ్ర ఇబ్బందులు




బూర్గంపహాడ్ జూలై 03 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లు కనీస మౌలిక సదుపాయాలు లేక దయనీయ స్థితిలో ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టాయిలెట్లలో నిరంతర నీటి సరఫరా లేకపోవడంతో వాటిని వినియోగించుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పరిశుభ్రత సక్రమంగా లేకపోవడం, నిర్వహణ లోపించడం వల్ల దుర్వాసన వ్యాపించడంతో పాటు ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పబ్లిక్ టాయిలెట్లను అందుబాటులో ఉంచాల్సిన గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు.పబ్లిక్ టాయిలెట్లలో నిరంతర నీటి సరఫరా, రోజువారీ పరిశుభ్రత నిర్వహణతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన పబ్లిక్ టాయిలెట్లు ప్రతి పౌరుడి హక్కు అని, సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## కొండగడప పాఠశాలలో పర్యావరణ అవగాహన కార్యక్రమం



మోత్కూర్ జూలై 3 (జనంసాక్షి) మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కొండగడపలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండ్రు సత్తయ్య ఆధ్వర్యంలో "విత్తడం నుండి పెరగడం" అనే అంశంపై పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణ అవసరం, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన బాధ్యత గురించి వివరించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎం. శ్యామల, జి. శ్రీనివాసరావు, జి. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం పెంపొందించడంలో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

# జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి: పి డి ఎస్ యు

- విద్యార్థుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం
- పాఠశాలలను మూసివేతని ఆపాలి
- సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



టేకులపల్లి, జూలై 3(జనంసాక్షి): ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లి వద్ద విద్యార్థులతో కలిసి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న చేపట్టనున్న దేశవ్యాప్త విద్యా బంద్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం మాట్లాడు తూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు తెలంగాణలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలు కొనసాగుతు న్నాయనీ, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో వేలాది ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, సరిపడా బోధనా సిబ్బంది లేక విద్యార్థుల చదువులు దెబ్బ తింటున్నాయనీ,కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను దోచుకుంటు న్నాయనీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు బలవంతంగా విక్రయిస్తూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాయనీ, ప్రభుత్వం ఈ దోపిడీని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందనీ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం,పరిశు భ్రత, భద్రత, తగిన వసతులు కల్పించాలనీ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనీ, ఎన్ఈపీ–2020 పేరుతో విద్యను మరింత కార్పొరేటీకరించే విధానాలను నిలిపివేయాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



బూర్గంపహాడ్ జూలై 03 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమిపురం?2 అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలను స్థానిక సర్పంచ్ ముందా నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. పిల్లల విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే గ్రామపంచాయతీ తరఫున తన వంతు సహకారం అందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద బాలిక వైద్యానికి

# రూ.10 వేల ఆర్థిక సాయం

బూర్గంపహాడ్ జూలై 03 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన నిరుపేద బాలిక షేక్ ఆయేషా పర్వీన్ (9) వైద్య చికిత్స కోసం ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. సారపాక గ్రామపంచాయతీ రాజీవ్‌నగర్‌కు చెందిన ఆయేషా పర్వీన్ కొంతకాలం క్రితం ఇంట్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలు విరిగింది. ఆమెకు శస్త్రచికిత్స అవసరమని, చికిత్సకు సుమారు రూ. 1.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిసిన మేవా కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతుగా రూ.10 వేల నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కూలి పనిపై ఆధారపడే నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయని, ఆ విషయాన్ని తెలుసుకుని కమిటీ తీర్మానం మేరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఆయేషా పర్వీన్ త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మేవా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, మహమ్మద్ సోహెల్ పాషా, రెహమాన్, యూసుఫ్, మహమ్మద్ అజీజ్, అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం పరాకాష్టకు..

- ❍ రాయి ఉంచి కుట్లు వేసిన ప్రభుత్వ వైద్యులు..
- ❍ ఆసుపత్రి ముందు రోగి బంధువుల ఆందోళన..
- ❍ పర్యవేక్షణ కరువైన ప్రభుత్వ ఏరియా వైద్యశాల..






భద్రాచలం జూలై 03 (జనంసాక్షి) భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరి మరోసారి బయటపడింది. ఇప్పటికే అరకొర వైద్యసేవలందిస్తున్న ఏరియా వైద్యశాలలో శుక్రవారం నిర్లక్ష్యపు వైద్యం చేసిన ఘటన బట్టబయలయింది. భద్రాచలం పట్టణానికి చెందిన మడకం నాగేష్ అనే యువకుడు ఇటీవల ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి గాయాల పాలయ్యాడు. దీంతో అతను వైద్యశాలకు రాగా అక్కడి వైద్య సిబ్బంది కుట్లు వేసారు. కాగా గాయమైన చోట నొప్పి ఎక్కువగా రావడంతో శుక్రవారం ప్రయివేటు వైద్యశాలను ఆశ్రయించగా వారు ఎక్సరే తీయించారు. ఆ ఎక్సరేలో కుట్లు వేసే సమయంలో సరిగా శుభ్రం చేయకుండా వేయడంతో శరీరంలో మట్టి, చిన్న చిన్న రాళ్లు అలాగే ఉండిపోవడంతో తరచూ నొప్పి వస్తుందని బాధితుడి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన ఘటనపై శుక్రవారం బాధితుడు తరపు బంధువులు స్నేహితులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకొని ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్ రెడ్డి ఇతర వైద్యుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమయంలో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. వైద్యులు, రోగి బంధువుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కాగా రెండు రోజుల క్రితం బ్లడ్ బ్యాంక్ పై వచ్చిన వివాదం మరువకముందే మరో వివాదానికి ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి కేంద్ర బిందు అవటానికి ప్రధాన కారణం సిబ్బంది కొరతేనని స్పష్టమవుతుంది. ఇదిలా ఉండగా అధికారుల పర్యవేక్షణ కరువైందని, డాక్టర్లు సమయపాలన లేకుండా మితిమీరిన నిర్లక్ష్యం ఎక్కువైందని బాధుతని ధరపు బంధువులు ఆరోపించారు. గతవారం అత్యవసర సమయంలో స్వయాన శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు రంగంలోకి దిగి ఆపరేషన్ చేశారంటే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యుల కొరత ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రజా ప్రతినిధి వైద్యుడిగా మారి ప్రాణాలు కాపాడటం అభినందనీయమైనప్పటికీ ఆ సంఘటనతో ఆసుపత్రి వైద్య సిబ్బంది కొరత మరోసారి వెలుగులోకి వచ్చిందని చెప్పాలి.

## స్వర్ణభద్ర కవచాలతో దర్శనమిచ్చిన రామయ్య.



భద్రాచలం జూలై 03 (జనంసాక్షి) భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారు శుక్రవారం సందర్భంగా స్వర్ణభద్ర కవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే నిత్యకళ్యాణ మండపంలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# తోపుడు బండి సాధిక్ అలీ జ్ఞాపకార్థం శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు 15 డ్యూయల్ డెస్కుల విరాళం



కల్లూరు జూలై 3(జనం సాక్షి) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తోపుడు బండి ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వర్గీయ సాధిక్ అలీ 63వ జయంతినిపురస్కరించుకుని, ఆయన సతీమణి ఉషా సాదిక్ అలీ కల్లూరు పట్టణంలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలకు 15 డ్యూయల్ డెస్కులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. రత్న మాధురి అధ్యక్షతన సాదిక్ అలీ జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ మాట్లాడుతూ, స్వర్గీయ సాధిక్ అలీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తుదిశ్వాస వరకు నిరంతరం కృషి చేశారని, ముఖ్యంగా బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కల్లూరు ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ, సాధిక్ అలీ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన సతీమణి ఉషా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంఅభినందనీయమని అన్నారు. విద్యార్థులు కూడా సాధిక్ అలీ సేవా భావాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. పురపాలక సంఘ చైర్మన్ డి. మోహన్ మాట్లాడుతూ, సాధిక్ అలీ తో తనకు ఉన్న స్నేహబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ, కరోనా కాలం నుంచి సాధిక్ అలీ కల్లూరు మండలంలోని పేద విద్యార్థులకు ఆర్థిక, నైతిక పరంగా అండగా నిలిచి వారికి భరోసా కల్పించారని కొనియాడారు. అనంతరం ఉషా మాట్లాడుతూ, సాధిక్ అలీ నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థికి అందాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేశారని తెలిపారు. మండలంలోని పాఠశాలలను సందర్శిస్తూ వాటి అవసరాలను గుర్తించి సహాయం అందించేందుకు ఎల్లప్పుడూముందుండేవారని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సంక్షేమం కోసం తాను కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఇప్పటికే పెనుబల్లి మండలంలోని రామచంద్రరావుబంజర గ్రామ పాఠశాలకు, అలాగే కల్లూరుఎన్ఎస్పీ లోని పాఠశాలకు కూడా తన వంతు సహాయం అందించినట్లు పేర్కొన్నారు. సాధిక్ అలీ 63వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం శాంతినగర్ పెద్దలు ఉషా దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరయ్య , మాజీ ఎంపీటీసీ కొండూరు కిరణ్ , మాజీ వార్డు సభ్యుడు కొత్తపల్లి వెంకట కల్లూరు మండల యుటీఎఫ్ అధ్యక్షులు రాయల్ నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి కె. విజయ్ కుమార్ గుర్రాల సత్యానందం కె.వి. ఉస్మాన్ గుర్రాల సుధీర్ కుమార్ , కిషోర్ దత్త తేళ్లూరి భాస్కరరావు ఖమ్మంపాటి బాబూరావు , గద్దల సమాధానం ఖమ్మంపాటి జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలచెలక - పార్థసారథి పురం మధ్య అండర్ పాస్ రోడ్డు మరామత్తులు చేపట్టాలి

పెనుబల్లి, జూలై 3 (జనంసాక్షి) పెనుబల్లి మండలం ఉప్పలచెలక – పార్థసారది పురం గ్రామాల మధ్య ఉన్న రైల్వే అండర్ పాస్ రహదారి మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, డ్రైనేజ్ ఏర్పాటు చేయకుండా అసంపూర్తిగా వదిలి వేయడంతో రహదారిపై గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అన్నారు. బ్రిడ్జిని పరిశీలించిన సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి బొగ్గు రవాణా కోసం రైల్వే లైన్ ఏర్పాటు చేయగా



ఉప్పల చిలక నుండి నీలాద్రి వెళ్లే రోడ్డు మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారని. అండర్ పాస్ రోడ్డును కాంట్రాక్టర్ నీళ్లు పోవడానికి డ్రైనేజ్ ఏర్పాటు చేయకుండా నిర్మాణాన్ని మధ్యలోనే ఆపివేయడం వలన వర్షం వచ్చినప్పుడు నీళ్లు ఎటు వెళ్లకుండా రోడ్డు మధ్యలోనే ఆగిపోవడం వలన ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజు విద్యార్థులు, రైతులు, కార్మికులు, నీలాద్రి గుడికి వెళ్లే వారు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడం వలన ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి అండర్ పాస్ రోడ్డును మరమ్మతులు చేపట్టి, వర్షపు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గాయం తిరుపతి రావు, చిమట విశ్వనాథం, వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీ 11వ వార్డులో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం

కల్లూరు జూలై 03(జనం సాక్షి) కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ బాగం నీరజాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు పలువురు కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సిసి రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి అభివృద్ధి పనుల నిమిత్తం గతంలో 15 కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక కృషితో కల్లూరు నూతన మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.

# నిందితురాలిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం కార్పొరేషన్, జూలై 3 (జనం సాక్షి) ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 15 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేండ్రం పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే....ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లోఎనమ్ అసెట్ మేనేజ్మెంట్ పోర్టఫోలి లిమిటెడ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 15 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో " 2లక్షల రూపాయిలు, అదేవిదంగా వివిధ రాష్ట్రాలలో 38 క్రైమ్ లింక్స్ కేసులలో సుమారు 3 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన అకౌంటు హోల్డర్ మరియు అడ్వకేట్ అయిన ఆర్యదాస్ షైలజ ,వయస్సు 34 సం: లు కేరళ లోని త్రివేండ్రం సిటీలో అరెస్టు చేసి ఖమ్మం కి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్సైలు రంజిత్ కుమార్ , విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఉదయం 10 గంటలలోపు ఎఫ్ఆర్ఎస్, ఎండీఎం వివరాలు నమోదు చేయాలి

## పాఠశాలల పనితీరులో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు

## ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్ ఆదేశాలు



అన్నపురెడ్డిపల్లి, జూలై 3 ( జనం సాక్షి ) అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం ( ఎం ఆర్ సి )లో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖలో అమలవుతున్న నూతన విధానాలు, పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ప్రభుత్వ యాప్‌ల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ (ఎఫ్ ఆర్ ఎస్), మధ్యాహ్న భోజన పథకం (ఎం డీ ఎమ్) వివరాలను ప్రతిరోజూ ఉదయం 10 గంటలలోపు సంబంధిత యాప్‌లలో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే ఉపాధ్యాయుల హాజరును సకాలంలో నమోదు చేయడంతో పాటు, సెలవు వివరాలను ముందుగానే నమోదు చేయాలని ఆదేశించారు. అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, నిలకడ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో బేస్‌లైన్ టెస్టును ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నందున అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని సమావేశంలో పేర్కొన్నారు. విద్యాశాఖ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగుపర్చాలని అధికార యంత్రాంగం సూచించింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీసీవో, సీర్ పీ లు పాల్గొన్నారు.

# కాలానికనుగుణంగా పంట మార్పిడి చేయాలి

## అబ్బినేని శ్రీనివాసరావు



భద్రాచలం జూలై 03 (జనంసాక్షి) రైతులు కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని భద్రాచలం ప్రాథమిక పరపతి సహకార సంఘం అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు కోరారు. భద్రాచలంలో ఈ నెల 6 వరకు జరిగే సహకారా వారోత్సవాల సందర్భంగా ఆయన శుక్రవారం రైతులతో మాట్లాడారు. సహకార ఉద్యమంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సహకార సంఘాల లక్ష్యాలు వాటి సూత్రాలను వివరించారు. పీఏసీఎస్లో రైతులు సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను, బీమా పథకం ద్వారా కుటుంబానికి చేకూరే లాభాలను రైతులు తెలుసుకోవాలని కోరారు. ప్రధానంగా ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఉంటాయని వ్యవసాయ వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్న నేపథ్యంలో కాలానికి అనుగుణ పంటల మార్పిడి చేపట్టాలని రైతులను కోరారు. సొసైటీల నుండి పొందే రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనపల్లి ఆదినారాయణ, సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ చొరవతో ప్రారంభమైన మంచినీటి పైప్‌లైన్ పనులు

## - 300 మీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు



**ఖమ్మం రూరల్, జూలై 3 (జనంసాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు మరో కీలక హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. వార్డులో చాలాకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి, మున్సిపల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పైప్‌లైన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవడంతో శుక్రవారం పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శాబాద్ నగర్ ఆర్చి వద్ద కౌన్సిలర్ దండి రంగారావు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఆర్చి నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు సుమారు 300 మీటర్ల మేర కొత్త మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత అన్నారు. వార్డులో ఎక్కడ నీటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాలకు కూడా పైప్‌లైన్ విస్తరణ కోసం కృషి చేస్తాను అని తెలిపారు.కౌన్సిలర్ చొరవతో ఎట్టకేలకు పైప్‌లైన్ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచినీటి సౌకర్యానికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏర్పాటుకు సహకరించిన కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి కౌన్సిలర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలపై స్పందిస్తూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్న దండి రంగారావును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు శాబాద్ చిన్న సైదిరెడ్డి, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా టీసీవీ రెడ్డి జన్మదిన వేడుకలు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..

## హాజరైన తుంబూరు దయాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ అనిత

**ఖమ్మం రూరల్, జూలై 3 (జనంసాక్షి )**
సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తోట చిన్న వెంకటరెడ్డి (టీసీవీ రెడ్డి) జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని.అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా టీసీవీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అతిథులు, అనంతరం స్థానిక మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు దూరంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ పి.అనిత మాట్లాడుతూ, మానవత్వాన్ని చాటే ఇటువంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్,వార్డ్ కౌన్సిలర్ రవీందర్,టెలికామ్ అడ్వైసర్ కమిటీ మెంబెర్ రంజిత్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు మహేష్,చిదుముల వెంకటరెడ్డి, ఎర్ర రవీందర్ రెడ్డి,తోట శ్రీనివాస రెడ్డి,నారీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వైద్యశాఖ అధికారి

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 3 (జనంసాక్షి)**
జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని వైద్య సంస్థల్లో సేవల నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా వైద్య ఢ ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు తెలిపారు.ఈరోజు ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో ఉన్న వేగ హోమియోకేర్ క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఖమ్మంలో ఉన్న జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, పోలియెటివ్ కేర్ సెంటర్, డయాబెటిక్ సెంటర్, మరియు రేడియోలోజీ డిపార్ట్మెంట్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు వివరాలు, చికిత్స విధానం, రికార్డుల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, అవసరమైన మందులు, పరికరాల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తూ సకాలంలో, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అదేవిధంగా ప్రతి రోగికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో అందించడంతో పాటు, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా వైద్య ఢ ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు ఆదేశించారు.

# అరుణోదయ నాగన్న కన్నుమూత

## విప్లవ లోకానికి తీరని లోటు



**తిరుమలయపాలెం, (జనంసాక్షి) :**
అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక నాయకులు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అరుణోదయ నాగన్న (51) శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాగన్న మరణం ప్రజా సాంస్కృతిక, విప్లవ పోరాట లోకానికి తీరని లోటని పాలేరు నియోజకవర్గ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు మందడి ఇజ్రాయిల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఖమ్మంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై గళమెత్తి, సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించిన గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రజా ఉద్యమాలకు నాగన్న చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాగన్న మృతి పట్ల పలువురు విప్లవ, ప్రజా సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# 10న విద్యాసంస్థల బంద్




**ఖమ్మం, జులై 3 (జనంసాక్షి):**
విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించ నున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌లు మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులతో పాటు నాన్-టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. కనీస అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక లాలూచీ విధానం ఉందంటూ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధ నలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి, తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాల లను వ్యాపార కేంద్రాలుగా మార్చి, అధిక ఫీజులు, డొనేషన్లతో పాటు యూనిఫామ్‌లు, పుస్తకాలు, స్టేషనరీ సైతం పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలంటూ యాజమాన్యాలు తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణ కోసం ఈ నెల 10న చేపట్టే విద్యాసంస్థల బంద్‌కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మదుపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్, పీడీఎస్‌యూ నాయకులు లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ కె విజయలక్ష్మి కి టీజీవో ఖమ్మం జిల్లా అభినందన



ఖమ్మం, జూలై 03, (జనంసాక్షి) :
ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపాల్‌గా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి విజయలక్ష్మి కి టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో జిల్లా కార్యవర్గం ఘనంగా అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ బాలికల కళాశాలను ఖమ్మంలో ముందు వరుసలో ఉంచాలని, కళాశాల అభివృద్ధికి అంకిత భావం కలిగిన ప్రిన్సిపల్ రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జి జే ఎల్ ఏ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కే ఎస్ రామారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు ప్రమీల, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు. మహేష్, ప్రిన్సిపల్స్ విజయ కుమారి, సింహాచలం, టీజీవో కార్యవర్గ సభ్యులు జాన్ పాటిల్, చంద్రకళ, రామయ్య, పలువురు ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ పాల్గొని శ్రీమతి విజయలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

# శివాలయ దొంగతనం, ద్విచక్ర వాహన చోరీ కేసులు ఛేదన

## ఒకరి అరెస్టు.. బంగారం, వెండి వస్తువులు, ద్విచక్ర వాహనం స్వాధీనం

**హాలియా, జూలై 3 జనం సాక్షి:**
హాలియా పోలీసు పరిధిలో ఇటీవల జరిగిన శివాలయ దొంగతనం, ద్విచక్ర వాహన చోరీ కేసులను పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారు, వెండి వస్తువులతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 29, 30 తేదీల రాత్రి హజారిగూడెం గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలోకి చొరబడిన నిందితుడు నాలుగు బంగారు పుస్తెలు, ఒక వెండి చెంబు, ఒక వెండి పళ్లెంను దొంగిలించాడు. అనంతరం ఆ సొత్తును తరలించేందుకు ఇబ్రహీంపేట స్టేజీ వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అపహరించాడు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం కొత్తపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటాడి పట్టుకుని విచారించగా అతడు అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన కటికర్ల మురళిగా గుర్తించారు. విచారణలో శివాలయ దొంగతనం, ద్విచక్ర వాహన చోరీ చేసినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి నాలుగు బంగారు పుస్తెలు (సుమారు 16 గ్రాములు), ఒక వెండి చెంబు (సుమారు 209 గ్రాములు), ఒక వెండి పళ్లెం (సుమారు 97 గ్రాములు), దొంగిలించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు గతంలో కూడా మరో దొంగతనం కేసులో అరెస్టై న్యాయస్థాన ఆదేశాలతో రిమాండ్‌కు వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు



పంపింది. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ పో ప్రజలు ఇళ్లు, దేవాలయాలు, వాహనాల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# అడ్డగూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి

**అడ్డగూడూరు/జూలై03(జనం సాక్షి)**
అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డి.రేపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లింగాల నర్సిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులకు అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య కి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలపరిచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు..

# రోడ్డు ప్రమాదంలో బైకిస్ట్‌కు తీవ్ర గాయాలు

## సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

గుర్రంపోడు, జులై 03, (జనంసాక్షి)
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి '108' సిబ్బంది సకాలంలో ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం గానుగపల్లి గ్రామానికి చెందిన సిహెచ్. నరసింహ (తండ్రి చెంద్రయ్య) ఉదయం తన బైక్‌పై చిన్న మందాపురం రోడ్డులో గల పొలం దగ్గరకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆయన బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గుర్రంపోడు '108' అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈఆర్సీపీ డాక్టర్ మనీష్ సలహాతో ఈఎంటీ గిరి, పైలట్ శివాజీ క్షతగాత్రునికి అంబులెన్స్‌లోనే ఇంజక్షన్ ట్రామడోల్, గ్లూకోజ్ ద్రావణం అందిస్తూ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో బాధితుడిని ఆసుపత్రికి చేర్చడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన '108' సిబ్బందిని గ్రామస్థులు అభినందించారు.



# పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన

**సంస్థాన్ నారాయణపురం. జులై 3. (జనం సాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 26 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు, 1 వ వార్డు,5 వ వార్డులలో, గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గ,పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, ఏఈ దివ్య, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్తిపెల్లి యాదయ్య, చిలుకూరి శీను, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్, కారోబార్ పున్నం యాదగిరి, బద్దం గిరి, పెద్దగోని వెంకటయ్య, వడ్డేపల్లి శివ, రెవనపల్లి గోపాలు, కొమిశెట్టి ప్రవీణ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.







# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, జూలై 3 (జనం సాక్షి):**
94 భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ 2026) కార్యక్రమాన్ని ఈఆర్వో, ఆర్డీవోతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వచ్చిన ఎస్ఐఆర్ 2026 పరిశీలకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ పోలింగ్ స్టేషన్ నెం.174 మరియు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెం.163లను సందర్శించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, బూత్ స్థాయి అధికారుల పనితీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియను పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా వెలుగు వెంకన్న

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కౌన్సిలర్ వెలుగు వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమితులైన కౌన్సిలర్ వెలుగు వెంకన్నకుపలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ హరిసింగ్

మోత్కూర్ జులై 03 (జనం సాక్షి)
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూర్యాపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిసింగ్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని కొండగడప, పాటిమట్ల గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, వాటిని నింపే విధానంపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

